మన మీ..

# వార్త

ప్రతి అక్షరం... ప్రజల కోసం

TGBIL/25/A0512

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం
09 అక్టోబర్ 2026

పేజీలు : 6

@mvaartanews

www.mivaartanews.com

# శ్రీ చైతన్యలో ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో ఇన్నోవేషన్ వర్క్ షాప్.

**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడంతో పాటు సృజనాత్మక ఆలోచనలు, ఆవిష్కరణలు, స్టార్టప్‌ల వైపు ప్రోత్సహించేందుకు శ్రీ చైతన్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ లో ఐఐటీ బాంబే ఆధ్వర్యంలో వర్క్ షాప్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని తొలుత జ్యోతి ప్రజ్వలనతో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ గారు మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఐఐటి బాంబే ఆధ్వర్యంలో ఈ సెల్ స్థాపన కోసం దేశం లో పలు కళాశాలలో పాల్గొనగా దానిలో 15 కళాశాల లు ఎంపిక అవగా అందులో శ్రీ చైతన్య ఒకటి గా నిలవడం గర్వకారణమని అని,కళాశాలకు మెంటార్ గా ఐఐటీ బాంబే ఎలక్ట్రికల్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ధనలక్ష్మి గోపాల్ నియమితులయ్యారని అని, ఈ సెల్ ద్వారా విద్యార్థులు సమాజంలో ఉన్న సమస్యలను గుర్తించి, వాటికి సాంకేతిక పరిష్కారాలను రూపొందించే దిశగా ప్రోత్సాహం పొందుతారని తెలిపారు. విద్యార్థుల అకడమిక్ విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. ఐఐటీ బాంబే వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలతో అనుసంధానం ద్వారా విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ, సాంకేతిక అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటి బాంబే ప్రతినిధి షేక్ సాహిల్ జమీల్





మాట్లాడుతూ, ఈ సెల్ ద్వారా విద్యార్థులకు స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ సెంటర్లు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారు స్వయంగా స్టార్టప్‌లను ప్రారంభించే స్థాయికి ఎదగడానికి అవసరమైన మార్గదర్శకత్వం లభిస్తుందని, ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల భవిష్యత్‌కు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రముఖ విద్యాసంస్థలు, పరిశ్రమల సహకారంతో మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు.విద్యార్థులను భవిష్యత్ సాంకేతిక రంగానికి సిద్ధం చేయడంలో శ్రీ చైతన్య మరో ముందడుగు వేసిందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట చలపతి మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రస్తుత సాంకేతిక రంగంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, ఆధునిక సాంకేతికత వినియోగం, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు తదితర అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సాంకేతిక అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చుని,. ప్రముఖ విద్యాసంస్థ అయిన ఐఐటీ బాంబేతో అనుసంధానం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక శిక్షణ అందించడం అభినందనీయమని అన్నారు.ఎలక్ట్రికల్ విభాగం అధిపతి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సృజనాత్మక ఆలోచనా విధానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కలశాల డీన్ అకాడమిక్స్ డాక్టర్ సుదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కిషోర్, ట్రైనింగ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,రీసెర్చ్ ఇన్నోవేషన్ హెడ్ డాక్టర్ మురళి మోహన్ వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మానసిక అనారోగ్యాన్ని అధిగమించాలి.

**- 10న వరల్డ్ మెంటల్ హెల్త్ డే ప్రముఖ సైకాలజిస్ట్ లక్ష్మీ తాళ్లూరి.**

**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

మానసిక అనారోగ్యాన్ని అధిగమించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని తయారు చేయడంకోసం కృషి చేస్తున్నట్లు ప్రముఖ సైకాలిజస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్ లక్ష్మీ తాళ్లూరి పేర్కొన్నారు. అందులో భాగంగానే ఈ నెల 10న సాయంత్రం ఆరు గంటలకు ఖమ్మం లోని జెడ్పీ సమావేశం మందిరంలో వరల్డ్ మెంటల్ హెల్త్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో లక్ష్మీ తాళ్లూరి మాట్లాడుతూ వరల్డ్ మెంటల్ హెల్త్ డే కార్యక్రమంలో భాగంగా వంద పోస్టర్లతో గ్యాలరీ ఏర్పాటు చేస్తున్నామని, దీనిని మమత ఆసుపత్రికి చెందిన ప్రముఖ క్లినికల్ సైకాలజిస్ట్, డాక్టర్ ఎస్.మంజుల ప్రారంభించనున్నారని తెలిపారు. ఇంకా కార్యక్రమానికి సూపరిండెంటెండ్ ఆఫ్ పోలీస్ రీజనల్ ఇంటిలిజెన్స్





ఆఫీసర్, ఖమ్మం రీజియున్ శ్రీరామోజు రమేష్, ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ సతీష్ బాబు, జైల్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఏ.శ్రీధర్, ప్రముఖ సైకాలజిస్ట్, సన్‌షైన్ స్కూల్ ఛైర్మన్ డాక్టర్ టి.సృజన్ కుమార్, పిజి కాలేజీ ప్రిన్సిపాల్, సైకాలజీ యోగాథెరఫి డాక్టర్ టి.గోపి, సైకాలజిస్ట్ ఏ.నాగరాజు, ఎన్‌సిఎస్‌సి కో ఆర్డినేటర్, ఏపిఏఐ ఖమ్మం ప్రెసిడెంట్ ఇ.వెంకటేశ్వర్లు హాజరు కానున్నట్లు తెలిపారు. సమాజంలో ఎన్నో అమానుష, అసాంఘిక సంఘటనలు జరగడానికి కారణం మానసికంగా ఆరోగ్యంగా లేకపోవడమ్మనన్నారు. విలువలతో కూడిన వ్యక్తులతో కలిసి పని చేయడం వల్ల చాలా విషయాలు నేర్చుకోవచ్చనన్నారు. విద్యార్థి దశ నుండే వారి మెదళ్లలో చదువుతో పాటు మానసిక పరిపక్వత పెంపొందించడం చాలా అవసరమన్నారు. ఎన్నో రకైమెన మానసిక ఒత్తిళ్లు ఉదాహరణకు స్ట్రెస్, కోపం, ఎన్నో రకాల ఫోబియాలను అధిగమించడం ఈ కార్యకమం ముఖ్య ఉద్దేశమన్నారు. దీన్ని విజయువంతం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో కార్యక్రమ కోఆర్డినేటర్ దాసరోజు శ్రీనివాస్, డాక్టర్ పవన్, డాక్టర్ రచన, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## కలివేరులో వైద్య శిబిరం.

**- జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు.**

**చర్ల అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**



సత్యనారాయణపురం పరిధిలోని కలివేరు గ్రామంలో గురువారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి గ్రామస్తులు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు. శిబిరంలో సాధారణ జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేశారు. రక్తపోటు, మధుమేహ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు తక్షణ నిర్ధారణ పరీక్షలు చేసి తగిన మందులను అందించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామస్తులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. భోజనం చేసే ముందు చేతులు, కాళ్లు శుభ్రంగా కడుక్కొని ఆహారం తీసుకోవాలని తెలిపారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ శిబిరంలో మొత్తం 77 మంది సాధారణ రోగులకు, ముగ్గురు జ్వరంతో బాధపడుతున్న వారికి వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సందీప్, ఆరోగ్య సహాయకుడు టి. వేణు, సహాయ నర్సు మంత్రసాని తిరుపతమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాకర్స్ ఇంటర్నేషనల్ 40వ వార్షికోత్సవం సందర్భంగా రన్నర్ పిల్లి రాజుకు ఘన సన్మానం.

**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త:**



ఖమ్మం వాకర్స్ ఇంటర్నేషనల్ 40 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లకారం ట్యాంక్ వాకర్స్ క్లబ్ దుర్గ మహిళా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పోలీస్‌కు చెందిన ప్రముఖ రన్నర్, అథ్లెట్ పిల్లి రాజును ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధా చైర్మన్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పిల్లి రాజు తన అద్భుతమైన క్రీడా ప్రదర్శనలతో దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రానికి, ఖమ్మం జిల్లాకు మంచి పేరు తీసుకువస్తున్నారని అభినందించారు. ముఖ్యంగా 100 కిలోమీటర్ల అల్ట్రా రన్‌తో పాటు, లడఖ్‌లో అత్యంత క్లిష్టమైన 72 కిలోమీటర్ల ఖర్దుంగ్,ల ఛాలెంజ్ ను పూర్తి చేయడం గొప్ప విజయమని అన్నారు.



సుమారు 17,678 అడుగుల ఎత్తులో, అత్యల్ప ఉష్ణోగ్రతలు, తక్కువ ఆక్సిజన్ వంటి ప్రతికూల పరిస్థితుల్లో 72 కిలోమీటర్ల పరుగు పూర్తి చేయడం సాధారణ విషయం కాదని, అలాంటి కఠినమైన సవాళ్లను అధిగమించిన గొప్ప విజేత మన ఖమ్మం జిల్లా వాసి కావడం జిల్లాకు గర్వకారణమని దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. పిల్లి రాజు కేవలం పతకాలు సాధించడమే కాకుండా, రన్ ఫర్ హెల్త్ సే నో టూ డ్రగ్స్ అనే సందేశంతో యువతను ఆరోగ్యం, క్రీడలు, క్రమశిక్షణ వైపు ప్రోత్సహిస్తున్నారని అన్నారు. ఆయన కృషి ఎంతోమంది యువతకు స్ఫూర్తిగా నిలుస్తోందని కొనియాడారు.

ఈ సందర్భంగా సుధా చైర్మన్ దుర్గాప్రసాద్ పిల్లి రాజును భారీ పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ అధ్యక్షులు కొలనుపాక శ్రీనివాసరావు, కార్యదర్శి భోగి వెంకన్న, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, కోఆర్డినేటర్ డా. డీసీపీ రావు, శ్రీ దుర్గ మహిళా వాకర్స్ క్లబ్ అధ్యక్షురాలు దొంతు జ్ఞానేశ్వరి, జోనల్ చైర్‌పర్సన్ కొలనుపాక రమాదేవి, కోచ్ ఖాదర్ బాబా తదితరులతో పాటు వాకర్స్ క్లబ్ సభ్యులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లి రాజు మాట్లాడుతూ.. తన క్రీడా ప్రయాణాన్ని గుర్తించి సన్మానించిన, లకారం ట్యాంక్ వాకర్స్ క్లబ్, శ్రీ దుర్గ మహిళా వాకర్స్ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ నడక, పరుగు వంటి వ్యాయామాలను జీవితంలో భాగం చేసుకోవాలని, యువత క్రీడల వైపు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు.

## ఖమ్మం ఎంపీపై ఢిల్లీ పోలీసుల లాఠీచార్జ్ సిగ్గుచేటు.

**- రాహుల్ గాంధీని అదుపులోకి తీసుకోవడాన్ని అడ్డుకున్న ఎంపీలపై అమిత్ షా గుండాల చర్యలను ఖండిద్దాం.**

**- అమిత్ షా రాజీనామా చేయాలి.**

**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**



ఢిల్లీలో కొనసాగుతున్న ప్రతిపక్షాల నిరసనల సందర్భంగా ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డిపై ఢిల్లీ పోలీసులు లాఠీచార్జ్ చేసిన ఘటనపై ఖమ్మం జిల్లా మాజీ టాక్ అడ్వైసరీ కమిటీ మెంబెర్ ఉమ్మనేని కృష్ణ తీవ్రంగా స్పందించారు. రాహుల్ గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని నిరసిస్తూ ఎంపీలు ఆందోళన చేస్తున్న సమయంలో బ్రిటీష్ కౌన్సిల్ సమీపంలో పోలీసులు చేసిన లాఠీచార్జ్ లో రఘురాంరెడ్డికి లాఠీ దెబ్బలు తగిలిన నేపథ్యంలో ప్రజల చేత ఎన్నుకున్న నాయకులపై ఢిల్లీ పోలీసులు ప్రవర్తించిన తీరుపై ఉమ్మనేని కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాప్రతినిధులపై పోలీసుల బలప్రయోగం ఆందోళన కలిగించే పరిణామమని, ప్రతిపక్ష నాయకులపై పోలీసు చర్యలకు బాధ్యత వహిస్తూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఉమ్మనేని కృష్ణ డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశాలపై ప్రతిపక్షాలు చేపట్టిన నిరసనలను అణచివేయకుండా, ప్రజాస్వామ్య పద్ధతిలో సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఫాక్స్ కాన్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ విద్యార్థులు.



**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్ లోని టాస్క్ ఆధ్వర్యంలో గత నెల 22వ తారీఖున నిర్వహించిన జాబ్ డ్రైవ్ లో తృతీయ సంవత్సరం బిఏ, బీకాం, బీఎస్సీ గ్రూపుల నుండి 26 మంది విద్యార్థులు హైదరాబాదులోని ప్రముఖ కంపెనీ ఫాక్స్ కాన్ లో 2.16 ప్యాకేజీ తో ప్లేస్మెంట్స్ లభించాయని, 43 మంది విద్యార్థినిలు ఖమ్మంలోని ముత్తూట్ ఫైనాన్స్, దీపిన్ ఏ ఐ సంస్థలలో 1.5 లీ ప్యాకేజీ తో ప్లేస్మెంట్స్ పొందారని ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. ఈ ప్రోగ్రాం నిర్వహణలో కృషి చేసిన టాస్క్ కోఆర్డినేటర్ వేముల రామారావు, మెంటార్ చెరుకూరి కవిత, కళాశాల బోధన బోధనేతర సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేస్తూ విద్యార్థులని అభినందించారు.

## మహిళా కళాశాల లో ఘనంగా బతుకమ్మ సంబరాల వేడుకలు.




**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**



ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల అటానమస్, ఖమ్మంలో 08-10-2026న నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా ముగిశాయి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోతు రెడ్డి గారి ఆధ్వర్యంలో మహిళా సాధికారత విభాగం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, మహిళా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించారు. సంప్రదాయ బతుకమ్మలతో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. సిబ్బంది, విద్యార్థినుల సమష్టి భాగస్వామ్యంతో బతుకమ్మ సంబరాలు విజయవంతంగా ముగిశాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జానకి రామారావు, అధ్యాపకులు బొజ్జ రమాదేవి, శ్యామల దేవి, సావిత్రి, కవిత, రవిశంకర్, బొంద్యాలు, ప్రవీణ్, రమేష్, శ్రీనివాస్ రావ్, రామ కుమార్ స్వామి, రామారావు, వెంకన్న, గాయత్రి, సూర్యాలక్ష్మి, హేమలత, చరిత్ర, పేరెల్లి శ్రీను, జానకిరామ్, శోభారాణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి దాతల చేయూత.

**- 30 జతల దుస్తులు, 50 కిలోల బియ్యం వితరణ.**

**చర్ల అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థితికి చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలని వనవాసీ కళ్యాణ పరిషత్ తెలంగాణ ప్రాంత సహ మహిళా ప్రముఖ్ పెద్దాడ ఆశాలత, ఉప్పరిగూడెం ప్రాథమిక పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు ఆనందకుమారి అన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ములుగు జిల్లా వెంకటాపురం పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న వేమాల ప్రసాద్, సునీత దంపతులు చర్లలోని వనవాసీ కొమరం భీం విద్యార్థి నిలయంలోని విద్యార్థులకు 30 జతల నూతన దుస్తులను అందజేశారు. అలాగే ఉపాధ్యాయురాలు ఆనందకుమారి తన జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థి నిలయానికి 50 కిలోల బియ్యాన్ని వితరణగా అందించారు. విద్యార్థి నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పెద్దాడ ఆశాలత, ఆనందకుమారి, విద్యార్థి నిలయ అధ్యక్షుడు తాటి పాపారావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ఉపాధ్యాయులు బోధించే పాఠాలను శ్రద్ధగా విని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు.

తాము కూడా పేద కుటుంబాల నుంచి వచ్చామని, శ్రద్ధతో చదివి ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకున్నామని వారు తెలిపారు. తమను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు చదువులో రాణించాలని ఆకాంక్షించారు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మారుమూల గ్రామాలకు చెందిన ఆదివాసీ విద్యార్థులకు విద్యతో పాటు జాతీయ భావాలను పెంపొందించేలా విద్యార్థి నిలయం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. కానిస్టేబుల్ వేమాల ప్రసాద్ గత జూలై 14న తన కుమారుడి జన్మదినం సందర్భంగా విద్యార్థి నిలయానికి వితరణ అందించారని, కొద్దికాలంలోనే మరోసారి విద్యార్థులకు నూతన దుస్తులు అందించి వారిపై తనకున్న మమకారాన్ని చాటుకున్నారని కొనియాడారు.
విద్యార్థి నిలయం కేవలం దాతల సహకారంతోనే కొనసాగుతోందని, దాతలను ఆదర్శంగా తీసుకుని మరింత మంది ముందుకు వచ్చి పేద విద్యార్థుల చదువుకు సహకరించాలని నిర్వాహకులు కోరారు. కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షుడు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్‌బాబు, నిలయ ప్రముఖ్ సంతోష్, ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

## చాగంటిపాటి సాయి వేద తొలి పెళ్లిరోజు వేడుకలు సేవా కార్యక్రమంతో ఆదర్శంగా.

**- వృద్ధ దంపతులకు పండ్లు, ఒకపూట భోజనం అందజేత.**

**చర్ల అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**



తొలి పెళ్లిరోజు సందర్భంగా చాగంటి పాటి సాయి, వేదవతి దంపతులు సేవా కార్యక్రమం చేపట్టి తమ వివాహ వార్షికోత్సవాన్ని ఆత్మీయంగా జరుపుకున్నారు. తమ తొలి పెళ్లిరోజును పురస్కరించుకుని తేగడలో ఓ వృద్ధ దంపతులకు పండ్లు, ఒకపూట భోజనం అందించేలా సదుపాయం కల్పించారు.

సాయి, వేదవతి మేనకోడలు తోటపల్లి హన్విత శ్రీ చేతుల మీదుగా వృద్ధ దంపతులకు పండ్లు, భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వృద్ధ దంపతులు సాయి, వేదవతి దంపతులకు ఆశీర్వాదాలు అందజేశారు. పెళ్లిరోజు వేడుకను కేవలం కుటుంబ సభ్యుల మధ్య జరుపుకోవడమే కాకుండా, అవసరంలో ఉన్న వారికి స్వీట్ హార్ట్ అందించడం ద్వారా మరింత అర్థవంతంగా మార్చుకున్నారు. అనంతరం సాయి, వేదవతి దంపతుల తొలి పెళ్లిరోజు వేడుకలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. తల్లిదండ్రులు, అత్తమామలు, మామయ్యలు, అత్తయ్యలు, బాబాయిలు, పిన్నులు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యుల మధ్య ఆత్మీయ వాతావరణంలో విందు ఏర్పాటు చేసి పెళ్లిరోజు వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. తొలి పెళ్లిరోజు సందర్భంగా సేవా కార్యక్రమం చేపట్టి తేగడలో వృద్ధ దంపతులకు ఆహారం అందించడం పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు సాయి, వేదవతి దంపతులను అభినందించారు. తమ ఆనందాన్ని ఇతరులతో పంచుకోవడం ద్వారా కుటుంబ వేడుకలకు సామాజిక బాధ్యతను జోడించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## ఎంపీపై జరిగిన లాఠీచార్జి పై ఖండన

## : జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి



**కారేపల్లి అక్టోబర్ 8 మీ వార్త ప్రతినిధి:**

ఖమ్మం ఎంపి రఘు రామ్ రెడ్డి పై డిల్లీ పోలీసులు లాటి ఛార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు అన్నారు. కారేపల్లి లో గురువారం ఇమ్మడిమట్లాడుతూ..ప్రజా స్వామ్య వ్యవస్థను బ్రష్టు పట్టించి అడ్డా దారిలో అధికారం లోకి వస్తున్న బి జె పి కి కాలం చెల్లిందని అన్నారు. బీజేపీ చేస్తున్న ఓటు చోరీ పై ప్రజలు కాంగ్రెస్ కి మద్దతుగా నిలవాలని కోరారు.ప్రజలు మోదీని ఇక నమ్మే పరిస్థితి లేదని. రాబోయే ఎన్నికల్లో కేంద్రం లో రాష్టం లో కాంగ్రెస్ ప్రభుత్వాలు వస్థాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.ఎస్ ఆర్ సోషల్ మీడియా కో ఆర్టినర్ తోగర శ్రీను పాల్గొన్నారు.

# సింగరేణి పీవీ నరసింహారావు కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి.

**- జీఎంకు వినతిపత్రం అందజేసిన ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు.**

**సత్తుపల్లి అక్టోబర్ 08 మీ వార్త అర్ సి:**

ల సత్తుపల్లి సెక్రటరీ జనరల్, మినిమం వేజ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ సూచన మేరకు సత్తుపల్లి ఏరియాలోని సింగరేణి పీవీ నరసింహారావు కాలనీలో కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబాల సౌకర్యార్థం మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు, భద్రతా సదుపాయాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారికి ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధి, భద్రత మరియు సంక్షేమానికి సంబంధించి కింది సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

**1. క్రీడా మైదానం ఏర్పాటు.**
కార్మికులు, ఉద్యోగులు, వారి పిల్లల కోసం ప్రత్యేక క్రీడా మైదానాన్ని ఏర్పాటు చేయాలి.

**2. ఎండి క్వార్టర్స్‌లో పార్కింగ్ షెడ్.**
పీవీ నరసింహారావు కాలనీలోని ఎండి క్వార్టర్స్‌లో ఉన్న పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు భవనాల మధ్య ఖాళీ స్థలంలో రేకుల షెడ్ ఏర్పాటు చేసి పార్కింగ్ సౌకర్యం కల్పించాలి.

**3. వాకింగ్ పాత్ ఏర్పాటు.**
ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని కాలనీలో వాకింగ్ పాత్ ఏర్పాటు చేయాలి.

**4. ఓపెన్ జిమ్ ఏర్పాటు.**
కాలనీలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసి ఉద్యోగులు, కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలి.



**5. సీసీ కెమెరాల ఏర్పాటు.**
ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, అవసరమైన ప్రాంతాల్లో కొత్త హై-మెగాపిక్సల్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా నిర్మానుష్య ప్రాంతాలు, బ్లైండ్ స్పాట్స్, కాలనీ ప్రవేశ ద్వారాల వద్ద అదనపు కెమెరాలు ఏర్పాటు చేయాలి.

**6. సెక్యూరిటీ గార్డుల ఏర్పాటు:**
కాలనీలో తగినంత భద్రతా సిబ్బంది లేకపోవడంతో రాత్రి వేళల్లో భద్రతా సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, తగిన సంఖ్యలో సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలి.

**7. కమ్యూనిటీ హాల్‌ను అందుబాటులోకి తీసుకురావాలి.**
కాలనీలోని కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించినప్పటికీ కార్మికులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని, వెంటనే వినియోగానికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

**8. ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కోర్టు.**
ఇండోర్ స్టేడియంలో సింథటిక్ కోర్టును ఏర్పాటు చేసి క్రీడాకారులు, కార్మికులు, ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకురావాలి.

**9. స్విమ్మింగ్ పూల్ పూర్తి చేయాలి**
కాలనీలో నిర్మాణంలో ఉన్న స్విమ్మింగ్ పూల్ పనులను వెంటనే పూర్తి చేసి కార్మికులు, ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు అందుబాటులోకి తీసుకురావాలి.

**10. కాంపౌండ్ వాల్, సోలార్ ఫెన్సింగ్:**
కాలనీ చుట్టూ ఉన్న కాంపౌండ్ వాల్ ఎత్తును పెంచడంతో పాటు భద్రతను మరింత బలోపేతం చేసేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి.

**11. పొదలు, చెట్లను తొలగించాలి:**
కాలనీ పరిసర ప్రాంతాల్లో చెట్లు, పొదలు అధికంగా పెరగడంతో పాములు, ఇతర విషపురుగులు సంచరించే అవకాశం ఉన్నందున, పెరిగిన పొదలు, చెట్లను తొలగించి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలి.
కార్మికులు, ఉద్యోగులు వారి కుటుంబాల భద్రత, ఆరోగ్యం, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని పై సమస్యలను తక్షణమే పరిష్కరించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని వినతిపత్రంలో కోరారు.
వినతిపత్రంపై సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ వెంకటాచారి సానుకూలంగా స్పందిస్తూ, సమస్యలను పరిశీలించి వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ మురళీకృష్ణ, జేవీఆర్ పిట్ సెక్రటరీ సీతారామరాజు, కిష్టారం పిట్ సెక్రటరీ షణ్ముఖాచారి, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ శ్రీధర్, ఇక్బాల్, అశోక్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే సంపూర్ణ, ఆరోగ్యం, అక్షరబ్యాసం.





**- గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి.**

**- సీడీపీఓ సత్యవతి.**

**సత్తుపల్లి అక్టోబర్ 08 మీవార్త అర్ సి:**

సత్తుపల్లి ప్రాజెక్టు పరిధిలోని సత్తుపల్లి సెక్టార్ రేజర్ల పంచాయతీలో పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, పోషకాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ.. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి పోషకాహారం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ రోజువారీ ఆహారంలో పోషక విలువలున్న పదార్థాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారులు మాంసకృత్తులు అధికంగా ఉండే ఆహారంతో పాటు ఆకుకూరలు, కూరగాయలు, తాజా పండ్లను తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. శరీరానికి హాని కలిగించే జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. ఆహారాన్ని తయారు చేసే విధానంలో తగిన జాగ్రత్తలు పాటించడంతో పాటు, రోజువారీ జీవనశైలిలో ఆరోగ్యకరమైన మార్పులు చేసుకుంటే అనేక అనారోగ్య సమస్యలను నివారించవచ్చని ఆమె వివరించారు. పోషకాహారంపై ప్రతి కుటుంబంలో అవగాహన పెరగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లను చిన్నతనం నుంచే పిల్లలకు నేర్పించాలని పిలుపునిచ్చారు. పోషణ మాసం కార్యక్రమాల ద్వారా మహిళలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగారేజర్ల సర్పంచ్ భీమిరెడ్డి అరుణ పాల్గొన్నారు, గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ వి. సుజాత, ప్రధానోపాధ్యాయుడు ఆదిల్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి శ్రీరామ్ కుమార్, అంగన్‌వాడీ టీచర్లు మార్థమ్మ, జయప్రద, పుల్లమ్మ, వీరవాణి, ఆశా వర్కర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలియన్ వారి ఆధ్వర్యంలో సన్మానం.

**- కంచె అనిల్ కుమార్ కు,దక్కిన అరుదైన గౌరవం.**

**- కంచ అనిల్ కుమార్ కళా సేవలు అభినందనీయం.**

**- లయన్, పితాని సత్యనారాయణ, ప్రోగ్రాం డైరెక్టర్**

**లయన్, బాబురావు దోతి, అధ్యక్షుల ప్రశంసలు.**

**కొత్తగూడెం అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి:**




పాటలే తన ప్రాణంగా, సంగీత వేతన ఆశయంగా కలలపై మక్కువతో కళాకారుడు కీర్తి గడించిన కొత్తగూడెం బాబు క్యాంపు ప్రాంతానికి చెందిన కంచ అనిల్ కుమార్ చిన్నతనం ఉండే మ్యూజిక్ పై మక్కువ తో ఏసుప్రభు నామం స్మరిస్తూ, ప్రభు సేవలో అన్నార్తులకు అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాలలో పాలుపంచుకుంటూ సింగరేణి బొగ్గు గనిలో అనంతరం వర్క్ షాప్ నందు కార్మికుడిగా విధులు నిర్వహిస్తూ, 35 సంవత్సరాల సుదీర్ఘకాలం సింగరేణి సంస్థ అభివృద్ధి కోసం శ్రమిస్తూ విధి నిర్వహణలో ఎంతటి జటిలమైన మైన సమస్య ఉన్నా వాటిని ఎదుర్కొంటూ కార్మికులతో మమేకమై స్నేహభావంతో చెలిమి చేస్తూ, పోస్ట్ ఆఫీస్ నందు గల పెద్ద చర్చిలో బాధ్యతాయుతమైన వ్యక్తిగా చర్చ్ అభివృద్ధి కోసం కమిటీలో తాను ఒకడిగా పని చేస్తూ ఏకమై, ప్రార్థన గీతాలు వందల కొలది రాస్తూ వాటికి సంగీతాన్ని సమకూరుస్తు, గీతాగాలాపనలు చేస్తూ, అలాగే గిటార్ వాయిస్ దైవారాధ గీతలను ఆలపిస్తూ ప్రభు సేవకులను తన్మయఆరాధకులుగా ఆరాధిస్తూ, మంచి మానవత్వం పరిమళించే ఈ కవి, సంగీత ఆరాధకుడిని లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం మిలియనీయం, ప్రోగ్రాం డైరెక్టర్ డి సి జి ఎం టి కోఆర్డినేటర్ లయన్,, పితాని సత్యనారాయణ క్లబ్ అధ్యక్షులు లయన్ బాబురావు దోతి, అధ్యక్షతన జరిగిన ఈ మహోన్నతమైన కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ లయన్ పగడాల నగేష్, ఆర్ సి లయన్ మండల రాజేశ్వరరావు, లయన్ రాజయ్య లయన్ బొక్క శ్రీనివాస్, సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కంచ అనిల్ కుమార్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది, కళామతల్లి ముద్దుబిడ్డ అనిల్ కుమార్ చిరకాలం సంపూర్ణ ఆయురారోగ్యాలతో విలసిల్లాలని ప్రముఖ అభ్యుదయ కవి, అరసం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తూముల శ్రీనివాస్, రచయితలు మమ్మద్ ముస్తఫా, సయ్యద్ అబ్దుల్ నజీర్, జంజర్ల కృష్ణమూర్తి, జినుకుల సదానందం, తదితరులు అభినందనలు తెలియ చేస్తూ కంచె అనిల్ కుమార్ నిరంతరం ఏసుప్రభు దైవారాధనలో తన జీవితాన్ని కొనసాగించాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# కార్మికుల హక్కులను కాపాడ ఏది అధికార కార్మిక సంఘాలు.

## కార్మికుల బలహీనతను సొమ్ముచేసుకుంటున్న గెలిచిన సంఘాలకు, సిఐటియు సూటి ప్రశ్న.

**కొత్తగూడెం అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి:**

సింగరేణిలో గెలిచిన గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు ఏఐటీయుసీ, ఐఎన్టీయూసీ నాయకులు గెలిచిన దగ్గర నుండి ట్రాన్స్ఫర్ కు ఒక రేటు, డిప్యూటేషన్ ఒకరేటు, క్వార్టర్ ఇప్పిస్తే ఒక రేటు, లైట్ జాబ్ ఒక రేటు అగ్రిమెంట్ పేరుతో ఒక్కొక్క అగ్రిమెంట్ ఒక్కొక్క రేటు చొప్పున పైరవీలకు పరిమితమైన సంఘాలపై విరుచుకుపడ్డా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద నరసింహారావు. గురువారం పివికె మొదటి షిఫ్ట్ లో బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిట్ మీటింగ్ లో నరసింహారావు మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి ముఖ్యంగా సొంత ఇంటి పథకాన్ని కమిటీల పేరుతో పక్కనపెట్టి అలాగే కారుణ్య నియమకాలను సాధించామని చెప్పుకుంటూ గతంలో ఉన్న 70%, 80%, 90% కేవలం 10%, 12 శాతానికి పరిమితం చేసి, కాళ్లు విరిగినా, స్టంట్ లు పడ్డా,వివిధ రోగాలతో జబ్బునపడి సిక్ లో ఉన్న కంపెనీ సర్కులర్ ప్రకారం 16 జబ్బుల కింద అని ఫీడ్ చేయకుండా కార్మికులను మోసం చేస్తున్న యాజమాన్యాన్ని ప్రశ్నించ కుండా గెలిచిన రెండు సంఘాలు మేము ఘన విజయాలు సాధించామని చెప్పుకోవడం సిగ్గుచేటని తీవ్రంగా మండిపడ్డారు. రాబోయే కాలంలో కార్మికులు వీరికి తగిన గుణపాఠం చెప్పాలని పేర్కొన్నారు. తీసిన బొగ్గును సరఫరా చేసిన విద్యుత్ సంస్థల నుండి ట్రాన్స్కో, జెన్కో ద్వారా రావాల్సిన 56 వేల కోట్ల రూపాయలు ఇవ్వకుండా చేసిన రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై నోరు మెదపని సంఘాలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఈ గెలిచిన సంఘాలతో పాటు కోల్ బెల్ట్ లో ఉన్న ఎమ్మెల్యే లందరూ కూడా సింగరేణి మనుగడను ప్రశ్నార్థకంగా మారారని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలను సమర్థిస్తున్న నాయకులారా మీరు సింగరేణిని ముంచదల్చుకున్నారా లేక సింగరేణిని కాపాడదలచుకున్నారని సూటిగా ప్రశ్నించారు ? సింగరేణి కార్మికుల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు పెట్టిన రెండు మీటింగ్లలో కూడా వారికి సంబంధించిన సి ఎస్ ఆర్ నిధులు డిస్టిక్ మినరల్ ఫండ్ వసూలు చేసి దాంట్లో కమిషన్లు కొట్టడానికి చూశారే తప్ప, సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా తయారవుతుంటే ఒక్కరంటే ఒక్కరు కనీసం కొత్తగూడం ఎమ్మెల్యే సాంబశివరావు గారితో సహా సింగరేణి డబ్బులు ఇస్తారా లేదా అని అడిగిన పాపాన పోలేదంటే వారికి సింగరేణి పట్ల ఉన్న ధ్యాస అర్థమవుతున్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు. కొత్తగూడెం లో ఉన్న 350 ఎకరాల సింగరేణి భూమిని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ప్రభుత్వం అమ్ముకోవాలని సూచించారు. అలాగే వివిధ ప్రాజెక్టుల కింద సింగరేణి స్థలాన్ని కేటాయింపులు జరుగుతూ ఉంటే కండ్ల అప్పగించి చూస్తున్నారే తప్ప కొత్తగూడెం ఎమ్మెల్యే గారు వీటిపై స్పందించకుండా కార్మికుల సొంత ఇంటి పథకాన్ని అమలు చేయటానికి అవకాశం ఉన్న వాటిపై మాట్లాడకుండా రుద్రంపూర్, రామవరం, కొత్తగూడెం ప్రాంతాలలో కంపెనీ క్వార్టర్లు అన్యాక్రాంతమైపోతున్న వాటి గురించి కానీ, 40 సంవత్సరాలకు పైగా కట్టిన క్వార్టర్లు శిధిలావస్థలో ఉన్న క్వార్టర్లు కూల్చి డబుల్ స్టేర్ బిల్డింగులు కట్టడం ద్వారా సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని ఉద్దేశం కానీ కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు కి లేకపోవడం శోషనీయమని ఆయన ఆక్షేపించారు. సిఐటియు సూచించిన పథకం ప్రకారం కార్మికులకు అదనంగా భారం పడకుండా కంపెనీకి కూడా భారం పడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని మరియు సింగరేణి ఎన్నికల ముందు కార్మిక సంఘాలు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయటానికి ఉన్న అవకాశాలను పక్కనపెట్టి నీరుకార్చటం వీరికి తగునా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు వై. వెంకటేశ్వరరావు, నిమ్మలగడ్డ లక్ష్మణరావు, గడల నరసింహారావు, కొత్తపల్లి రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.





# క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యల పరిష్కారం కొరకు ప్రజా బాట.

- మోటార్లకు కెపాసిటర్ల ఏర్పాటు చేసుకోవాలి.
- ప్రజా బాటలో ఖమ్మం డివిజన్ విద్యుత్ ఆపరేషన్ డిఇ ఎన్.రామారావు, కొత్త లింగాల ఏఈ ఎన్. శ్రీనివాసులు.

**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

మోటార్లకు కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై వినియోగదారులు అవగాహన కలిగి ఉండాలని ఖమ్మం డివిజన్ విద్యుత్ ఆపరేషన్ డిఇ ఎన్. రామారావు పిలుపునిచ్చారు. గురువారం కామేపల్లి మండలం కొత్తలింగాల సెక్షన్ పరిధిలోని బర్లగూడెం, గోవింద్రాల గ్రామాల్లో నిర్వహించిన ప్రజా బాట కార్యక్రమంలో కొత్తలింగాల సెక్షన్ సిబ్బంది, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.మోటార్లకు సరైన సామర్థ్యం కలిగిన కెపాసిటర్లను ఏర్పాటు చేసుకోవడం ద్వారా పవర్ ఫ్యాక్టర్ మెరుగుపడటంతో పాటు విద్యుత్ వినియోగ సామర్థ్యం పెరుగుతుందని, వోల్టేజ్ సమస్యలను తగ్గించేందుకు ఇది దోహదపడుతుందని ఆయన వివరించారు.కొత్త లింగాల సెక్షన్ లో పొన్నెకల్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ బండిపాడు ఫీడర్‌లో ఒక లైన్ కెపాసిటర్ బ్యాంక్‌ను ఏర్పాటు చేశారు.కెపాసిటర్ బ్యాంక్ ఏర్పాటు అనంతరం ఫీడర్‌పై లోడ్ 96 యాంపియర్ల నుంచి 75 యాంపియర్లకు తగ్గింది. కొత్తలింగాల సబ్‌స్టేషన్‌లో లోడ్ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యుత్ సరఫరా నాణ్యతను మెరుగు పరిచేందుకు అవసరమైన సాంకేతిక చర్యలను చేపడుతున్నట్లు విద్యుత్ అధికారులు తెలిపారు. వినియోగదారులు తమ మోటార్లకు తగిన కెపాసిటర్లను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుని విద్యుత్‌ను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త లింగాల సబ్ స్టేషన్ ఏఈ ఎన్. శ్రీనివాసులు,లైన్ ఇన్స్పెక్టర్ వి.మధు, అసిస్టెంట్ హెచ్.బద్రు పలువురు రైతులు,వినియోగదారులు పాల్గొన్నారు.




## రుక్కి తండా సర్పంచ్ రమాదేవి కి అవార్డు.

- టిబి రహిత పంచాయతీగా రుక్కి తండా.




**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:** టీబి రహిత గ్రామ పంచా యతీగా కామేపల్లి మండలం రుక్కీ తండా గ్రామ పంచాయతీ ఎంపిక అయింది.ఈ సందర్భంగా టీబి ముక్తి భారత్ అభి యాన్ జోష్ టీం లంచ్ ఈవెంట్లో పాల్గొన్న సర్పంచ్ ఈ అవార్డును జిల్లా టీబి నివారణ అధికారి డాక్టర్ నివేదిత,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ వేణు చేతుల మీదుగా గురువారం సర్పంచ్ రమాదేవి ఈ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా టీబీ నివారణ అధికారి టీబీ నివారణ అధికారి నివేదిత మాట్లాడుతూ టీబి రహిత దేశంగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం టీబీ ముక్త్ భారత అభియాన్ ఫ్లాగ్ షిప్ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు.2030 కంటే ముందే దేశంలో టీబీని పూర్తిగా నియంత్రించాలని ప్రభుత్వాలు చర్యలు చేపట్టాయని తెలిపారు. గ్రామాల్లో టీబీ కేసులు పూర్తిగా తగ్గు ముఖం పట్టాయని ఎలాంటి లక్షణాలున్న తమ సమాచారం ఇవ్వాలని ఆమె సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో ఉన్న అన్ని గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచి అన్ని రకాల వ్యాధులకు దూరంగా ఉండేటట్లు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు విద్య వైద్యం సకాలంలో అందించడానికి శాయ శక్తుల ప్రయత్నిస్తానని పేర్కొన్నారు.

## దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో పర్యటించిన ఎమ్మెల్యే జారె.

**దమ్మపేట అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముందుగా గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో దమ్మపేట పోలీస్ స్టేషన్ లో అదనపు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న బాలస్వామి ఉత్తమ సేవా పథకం అందుకున్న తరుణంలో వారిని ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. అనంతరం మొండివర్రె గ్రామంలో అనారోగ్యంతో చనిపోయిన మారుతి కొర్రాజులు భౌతికకాయాన్ని సందర్శించి నివాళి అర్పించారు. దురదపాడు గ్రామంలో ఉపాధ్యాయులు కుర్సం వెంకటేష్ అనారోగ్య సమస్యతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో ట్రీట్మెంట్ పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకు తీసుకుంటుండగా అని పరామర్శించి ఆరోగ్య వివరాలను తెలుసుకున్నారు. అశ్వారావుపేట మండలం అచ్యుతాపురం గ్రామంలో తెల్లగొర్ల శ్రీను అనారోగ్య సమస్యతో ఆకస్మికంగా మరణించిన నేపథ్యంలో వారి పార్థివ దేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





### సిరిపురం మేజర్ కాలువకు

## గోదావరి జలాలు విడుదల.

- రైతుల పంట పొలాలకు సాగునీరు అందించడమే లక్ష్యం: ఎమ్మెల్యే మట్టా రాగమయి.



**సత్తుపల్లి అక్టోబర్ 08 మీ వార్త అర్ సి:**



తల్లాడ మండలం ఏన్కూరు లాకల్ వద్ద సీతారామ ప్రాజెక్టు కెనాల్ నుంచి సిరిపురం మేజర్ కాలువకు గోదావరి జలాలను గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ.. సీతారామ ప్రాజెక్టు ద్వారా విడుదలైన గోదావరి జలాలతో తల్లాడ, కల్లూరు మండలాల్లోని రైతుల పంట పొలాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. నీటి లభ్యతతో రైతులు తమ పంటలను సమృద్ధిగా సాగు చేసుకునేందుకు అవకాశం కలుగుతుందని, పంట పొలాలు సస్యశ్యామలంగా మారి రైతుల జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.రైతుల సాగునీటి అవసరాలను తీర్చడంలో సీతారామ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. రైతులకు సాగునీరు అందించి వ్యవసాయ రంగానికి అండగా నిలుస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గోదావరి జలాలు కాలువల ద్వారా తమ పంట పొలాలకు చేరుతుండటంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

## తండ్రి ఆశయాలకు సేవా కార్యక్రమాలతో నివాళి.

- తెగడ శ్రీ సరస్వతి విద్యా నికేతన్‌లో ఘనంగా వ్యవస్థాపకుల వర్ధంతి వేడుకలు.

**తెగడ అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**



శ్రీ సరస్వతి విద్యా నికేతన్ పాఠశాల వ్యవస్థాపకులు శ్రీనివాస చక్రవర్తి వర్ధంతిని పురస్కరించుకుని గురువారం పాఠశాలలో ఘనంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యా విలువలు, సేవా భావం, ధర్మబద్ధమైన జీవన విధానానికి సంబంధించిన ఆశయాలను స్మరించుకున్నారు. శ్రీనివాస చక్రవర్తి ఒక పాఠశాలను నిర్మించడమే కాకుండా, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, మానవతా దృక్పథాన్ని అందించాలనే లక్ష్యంతో పనిచేశారని నిర్వాహకులు తెలిపారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలను సేవా యోధులుగా గుర్తించి గౌరవించారు. వారికి కూరగాయలు, నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేశారు. పాఠశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విద్యా సామగ్రితో కూడిన విద్యార్థి కిట్లను అందించారు. విద్యార్థుల్లో మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని పెంపొందించేందుకు ప్రతి విద్యార్థికి ధ్యాన సాధన కోసం చాపలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులతో మొక్కలు నాటించారు. “ఒక బాలుడు ఒక మొక్క ఒక బాధ్యత” అనే సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకురాలు లిఖితా చక్రవర్తి మాట్లాడుతూ, తన తండ్రి శ్రీనివాస చక్రవర్తి నాటిన విద్యా విలువలు, సేవా భావం, ధర్మబద్ధమైన ఆలోచనలను ప్రతి సంవత్సరం మరింత ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఆయన జీవితం తమకు స్ఫూర్తిదాయకమని, ఆ స్ఫూర్తిని సేవా కార్యక్రమాల ద్వారా కొనసాగించడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని తెలిపారు. తండ్రి ఆశయాలను సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో సేవా భావం, కృతజ్ఞత, పర్యావరణ పరిరక్షణ, మానవతా విలువలను పెంపొందించేలా సాగింది. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రము.




**పాలేరు ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రుల ఓటర్ నమోదు కార్యక్రమాన్ని జనసేన పార్టీ పాలేరు నియోజకవర్గం నాయకులు యాసంనేని అజయ్ కృష్ణ కూసుమంచి మండల ఎన్నికల కోఆర్డినేటర్ గంజీ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఓటర్ నమోదు ప్రాముఖ్యతను వివరించి, అర్హత ఉన్న ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదుచేసుకోవాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి గడల శ్రీనివాసరావు కోసం జనసేన నాయకులు, జనసైనికులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అర్హులకు ఉచితంగా ఓటర్ నమోదు ప్రక్రియలో సహాయం అందిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి నాగరాజు, మండల నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం.

- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ భరోసా.
- జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ సమర శంఖం.

**అశ్వారావుపేట అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి వనమాల శ్రీనివాసరావు:** అశ్వారావుపేటలో ఘనంగా ముగిసిన టీజేఎంయు మహాసభలు అక్రిడేషన్లతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్‌కార్డులు ఇవ్వాలి యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ డిమాండ్. ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తున్న పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) సమర శంఖం పూరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్‌లో గురువారం నిర్వహించిన టీజేఎంయూ నియోజకవర్గ స్థాయి మహాసభలు అపూర్వ ఉత్సాహం, పాత్రికేయుల భారీ ఐక్యత నడుమ అత్యంత విజయవంతంగా ముగిశాయి.

**జర్నలిస్టులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే జారె ఆదినారాయణ.**

ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ.. సమాజంలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు కీలక వారధిగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు. నియోజకవర్గ పరిధిలోని పాత్రికేయుల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, విద్యా రాయితీలు అందేలా ప్రభుత్వం నుంచి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొనే అక్రమ కేసులు, వేధింపుల విషయంలో తాను వెన్నంటే ఉంటానని భరోసా ఇచ్చారు. నిజాన్ని నిర్భయంగా సమాజం ముందుకు తీసుకురావాలని, ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి దిశానిర్దేశం చేసే విధంగా కలాలకు పదును పెట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

**వాస్తవాలను వెలికితీయడమే జర్నలిజం: జూపల్లి రమేష్ బాబు.**

అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు మాట్లాడుతూ.. సమాజ హితం కోసం నిస్వార్థంగా పనిచేసే జర్నలిస్టులను ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో ఆదుకోవాలని కోరారు. వార్తలు రాసే సమయంలో వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రచురించడం ద్వారా సమాజంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని, సమస్య ఉన్నచోట రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ సంక్షేమ పథకాలు దక్కాలి: ఇనుపనూరి ప్రభాకర్.**

టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ మాట్లాడుతూ.. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఎన్నో హామీలు ఇచ్చి, గెలిచిన తర్వాత విస్మరించడం పాలకులకు పరిపాటిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులలో చిన్న, పెద్ద అనే వ్యత్యాసాలు సృష్టించి ప్రభుత్వాలు కాలయాపన చేయడం తగదన్నారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు, హెల్త్‌కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. చిన్న పత్రికల మనుగడ కోసం ప్రభుత్వ ప్రకటనలను సమానంగా కేటాయించాలని, ప్రతి జిల్లాకు రెండు చొప్పున అక్రిడేషన్లు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టుల సమస్యలు, వారు ఎదురుకుంటున్న కేసులపట్ల అండగా టీజేఎంయూ యూనియన్ అండగా ఉంటుందని, త్వరలో భద్రాద్రి జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు న్యూస్ పట్ల ట్రైనింగ్ నిర్వహిస్తారని ప్రతీ ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. అక్రిడేషన్ ఉన్న వారే జర్నలిస్టు లు కాదని, వర్కింగ్ జర్నలిస్టులు కూడా జర్నలిస్టులనే ఎవరికీ బయపడాల్సిన పనిలేదని, నిరంతరం ప్రజలకోసం, మన యూనియన్ సభ్యులకోసం మనమంతా అండగా ఉండాలని, భద్రాద్రి జిల్లా లో అన్నీ నియోజకవర్గంలో మహాసభలు నిర్వహించి, భద్రాద్రి జిల్లాలో అదిపెద్ద మీటింగ్ ఏర్పాటు చేస్తామని ప్రతీ ఒక్కరూ సహకరించాలని అన్నారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యు జె ఐ అనుబంధ సంస్థగా భవిష్యత్తులో జర్నలిస్టుల హక్కుల కోసం పెద్దఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, పాత్రికేయులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సామల ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఏఎం కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతగట్ల రవి, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణీత్ కుమార్, నాయకులు జి. రాజశేఖర్, రవి, శ్రీమన్నారాయణ, దమ్మపేట నుండి గంగాధర శ్రీను, సున్నం శ్రీను, చిన్న శెట్టి శ్రీను, వనమాల శ్రీనివాసరావు పసుపులేటి రమేష్, నవీన్, నీలం రాజేశ్వరిలతో పాటు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విలేకరులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.





## ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి.

- నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్.




**ఖమ్మం అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. తనిఖీ రిజిస్టర్లలో కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, డిటి అన్సారీ, అధికారులు తదితరులు ఉన్నారు.

## సర్ పేరుతో ఓట్ల తొలగింపు కు కుట్ర

- వామపక్ష నేతలపై లాఠీ చార్జీకి సీపీఐ(ఎం) ఖండన



**కారేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓట్ల తొలగింపుకు కుట్రకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం కారేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా జంతర్ మంతర్ వద్ద నిరసన తెలుపుతున్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు, యువతీ యువకులపై లాఠీచార్జి చేయడం, అక్రమ అరెస్టులకు పాల్పడటం దారుణమన్నారు. ఎన్నికల కమిషన్ అధికార బీజేపీకి ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో తొలగించిన లక్షలాది ఓట్లను తిరిగి జాబితాలో చేర్చాలన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలని, దానికి బాధ్యత వహిస్తూ ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు శాంతియుతంగా నిరసన తెలిపే వారిపై లాఠీచార్జి, అరెస్టులను చేయటం అవివేకమని వాటిని తక్షణమే నిలిపివేయాలని కోరారు.

## కామేపల్లి లో ఆత్మ ఆధ్వర్యంలో మహిళా రైతులకు శిక్షణ.

- జీవామృతం తయారీ పై ప్రదర్శన.
- పంటల సాగు పై అవగాహన అలవర్చుకోవాలి.




**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**

కామేపల్లి రైతు వేదికలో ఆత్మ ఆధ్వర్యంలో మహిళా రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సహజ వ్యవసాయం, కషా యాల తయారీ వినియోగం పై రైతులకు శిక్షణ ఇచ్చారు. అదే విధంగా ఇంటి తోట, భూసార పరిరక్షణ, నిర్వహణ, ఎల్‌నినో పరిస్థితులలో రబీ పంటల సాగు పై అవగాహన కల్పించి చైతన్యపరిచారు. జీవామృతం తయారీపై ప్రదర్శన కూడా నిర్వహించారు. అనంతరం ఆదర్శ మహిళ రైతులను శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఏవో (ఎఫ్ టి సి) అరుణ జ్యోతి, ఖమ్మం ఏవో (టెక్నికల్) ఎస్ వి కే నారాయణరావు, కామేపల్లి మండల వ్యవసాయ అధికారి బి.తారా దేవి, బి టి యం ఆనంద్, వ్యవసాయ విస్తరణ అధికారులు, మహిళ రైతులు, స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి హరినాయక్, సెర్ప్ ఏపిఎం మాదాసు వెంకట రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు పరిరక్షణకు కాంగ్రెస్ నిరసన ర్యాలీ.

- అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలి.



**చర్ల, అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:** ఓటు హక్కు పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో గురువారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ నాయుడు పాల్గొన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ, జిల్లా కాంగ్రెస్ నాయకత్వం, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పిలుపు మేరకు ఈ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని అన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా అర్హత కలిగిన ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించకూడదని డిమాండ్ చేశారు. ఇప్పటికే అన్యాయంగా తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ఓటర్ల జాబితాను పారదర్శకంగా రూపొందించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాడుతుందని వారు తెలిపారు.

## పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు తీసుకోవాలి.

- సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం.
- జంక్ ఫుడ్ వలన అనర్థాలు.
- పోషణ మాసం ముగింపు కార్యక్రమంలో కామేపల్లి సిడిపిఓ ఉమా.

**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**




పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తీసుకోవాలని కామేపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా కోరారు. కామేపల్లి మండలం గోవింద్రాల పంచాయతీ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించిన పోషణ మాసం ముగింపు కార్యక్ర మంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. తక్కువ ఖర్చుతో లభించే, అధిక పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను ప్రతి ఒక్కరూ తమ రోజువారీ ఆహారంలో భాగం చేసుకో వాలని సూచించారు.జంక్ ఫుడ్ వల్ల కలిగే అనర్థాలను వివరించి, ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన సమతుల్య ఆహారం పై కూడా అవగాహన కల్పించారు.పోషణ మాసం సందర్భంగా నెల రోజుల పాటు అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రజలకు పోషకాహార విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు.స్థానిక సర్పంచ్ బానోత్ కమలాదేవయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకుని, పోషకాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు.బ్లాక్ కో-ఆర్డినేటర్ రమేష్ మాట్లాడుతూ "మన అంగన్వాడీ మన బాధ్యత అనే భావనతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అన్నారు. ప్రతి కుటుంబానికి పోషకాహారం ప్రాధాన్యతను తెలియజేసి, ఆరోగ్యకరమైన చిన్నారులను తీర్చిదిద్దడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలని సూచించారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాల కార్యక్రమాన్ని కనుల పండుగగా నిర్వహించారు.కార్యక్రమం లో భాగంగా అందరితో పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్,సెక్టర్ సూపర్వైజర్ బి.వరలక్ష్మి, గోవింద్రాల సెక్టర్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు మెడికల్ క్యాంప్.





**సత్తుపల్లి అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి:** వేంసూరు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా వేంసూరులోని ప్రభుత్వ ఎస్సీడీడీ బాలుర వసతిగృహంలో వైద్య శిబిరం నిర్వహించారు. హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిమ్మిడి నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన జీవనశైలి, పోషకాహారం తీసుకోవడం, వ్యాధుల నివారణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా, ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం మౌనిక, ఆశా వర్కర్లు హిమంజలి, కె. అరుణ పాల్గొని విద్యార్థులకు అవసరమైనవైద్య సూచనలు అందించారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువులో మెరుగైన ఫలితాలు సాధించగలరని, వారి ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ అవసరమైన చర్యలు నిరంతరం చేపడుతున్నామని హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తిమ్మిడి నాగరాజు తెలిపారు.

## 101సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవు



**హోళగుంద :** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ దిలీప్ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరగట్టు దసరా బన్నీ ఉత్సవాల సందర్భంగా ప్రజలందరూ శాంతియుత వాతావరణంలో ఉత్సవాలను నిర్వహించుకోవాలని కోరారు.ఎవరూ ఇతరులను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం, వివాదాలకు దారితీసే చర్యలకు పాల్పడడం చేయరాదన్నారు .ప్రతి ఒక్కరూ సంయమనం పాటిస్తూ,పరస్పరం సహకరించుకుంటూ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖకు ప్రజలందరూ పూర్తిస్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.మరియు చట్టాన్ని ఉల్లంఘించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలియజేశారు.

# నేలకొండపల్లి మండలంలో కలుషితమవుతున్న

# స్వచ్ఛమైన నీరు లాభాల వెనుక ప్రజారోగ్యం బలి.

**నేలకొండపల్లి అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి:**
**నేలకొండపల్లి:** ఒకప్పుడు కుండలోని నీరు, బావి నీరు తాగిన గ్రామం ఇది. ఇప్పుడు ప్రతి ఇంట్లో 20 లీటర్ల వాటర్ క్యాన్. తాగునీరు వ్యాపారం కాదు, నమ్మకం. కానీ నేలకొండపల్లి మండలంలో ఆ నమ్మకాన్నే కొందరు సొమ్ము చేసుకుంటున్నారు. మండలంలోని 32 గ్రామ పంచాయతీల పరిధిలో దాదాపు 20కి పైగా ఆర్ ఓ వాటర్ ప్లాంట్లు ఎలాంటి నిబంధనలు పాటించకుండా నడుస్తున్నాయనేది క్షేత్రస్థాయి పరిశీలనలో బయటపడుతున్న చేదు నిజం.

**ఎందుకు ఇంతలా వెలిశాయి?**
మిషన్ భగీరథ నీరు వస్తున్నా, ప్రజల్లో ఫ్లోరైడ్, ఉప్పు నీటి భయం ఉంది. ఈ భయమే వ్యాపారంగా మారింది. కేవలం రూ.60 వేల నుండి లక్ష రూపాయలతో చైనా ఆర్ ఓ మెషిన్, రెండు మోటార్లు పెడితే ప్లాంట్ రెడీ. రోజుకు 100 క్యాన్లు అమ్మితే రూ.2000 నుండి రూ.3000 లాభం. ఈ లాభమే అర్హత లేనివారిని కూడా ఈ వ్యాపారంలోకి లాగుతోంది.

**నిబంధనలు ఏం చెబుతున్నాయి? జరుగుతున్నది ఏమిటి?**
చట్ట ప్రకారం ఒక వాటర్ ప్లాంట్ కు 7 రకాల అనుమతులు తప్పనిసరి. కానీ మండలంలో పరిస్థితి ఇందుకు పూర్తి భిన్నం.

**చట్టం ప్రకారం ఉండాల్సింది.**
ఫస్సై లైసెన్స్: ఆహార భద్రతా ప్రమాణాల లైసెన్స్ లేకుండా నీరు అమ్మడం నేరం. 7 సంవత్సరాల జైలు శిక్ష కూడా ఉంది. బిస్కెట్ (ఐఎస్ఐ - ఐఎస్ 14543): ఇది లేకుండా “ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్” అని అమ్మకూడదు. టిఎస్ పి సిబి అనుమతి: వాడిన కెమికల్స్, వ్యర్థ జలాల వదిలివేతకు కాలుష్య నియంత్రణ మండలి అనుమతి.
గ్రౌండ్ వాటర్ ఎన్ ఓ సి: రోజుకు వేల లీటర్లు తోడేస్తున్నారు. దీనికి గ్రౌండ్ వాటర్ శాఖ అనుమతి కావాలి.

**క్షేత్రస్థాయిలో జరుగుతున్నది:**
మండలంలో 80% ప్లాంట్లకు ఫస్సై లైసెన్స్ కూడా లేదు. ఐఎస్ఐ మార్క్ అసలే లేదు. క్యాన్లపై ఎలాంటి బ్యాచ్ నంబర్, తయారీ తేదీ, ఎక్స్పై తేదీ ఉండదు. ఫిల్టర్లు ఎప్పుడు మార్చారో రికార్డు లేదు. ల్యాబ్ టెస్ట్ రిపోర్ట్ అడిగితే బిక్కమొహం వేస్తున్నారు.



ప్రజారోగ్యంపై దీర్ఘకాలిక దెబ్బ.: శుద్ధి చేయని లేదా సరిగా శుద్ధి చేయని నీటిని తాగడం వల్ల తక్షణమే టైఫాయిడ్, డయేరియా, కామెర్లు వచ్చే ప్రమాదం ఉంది. అంతకంటే భయంకరమైన విషయం ఏమిటంటే, ఆర్ ఓ మెషిన్ సరిగా మెయింటెన్ చేయకపోతే, ఫిల్టర్లలో బ్యాక్టీరియా పెరిగి అదే నీటిని మరింత కలుషితం చేస్తుంది. టిడిఎస్ పేరుతో మొత్తం మినరల్స్ తీసేసి చప్పిడి నీరు ఇస్తే, దీర్ఘకాలంలో ఎముకల బలహీనత, గుండె జబ్బులు వస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు.



**వ్యవస్థ వైఫల్యం ఎక్కడ?**
ఈ ప్లాంట్లను తనిఖీ చేయాల్సిన బాధ్యత ముగ్గురిది. పంచాయతీ కార్యదర్శి: ట్రేడ్ లైసెన్స్ ఇచ్చేటప్పుడే ఫస్సై ఉందా లేదా చూడాలి. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్: నెలకు ఒకసారి తనిఖీ చేయాలి. డి ఎం హచ్ ఓ టి ఎస్ పిసిబి: ఫిర్యాదు వస్తే సీజ్ చేయాలి. కానీ ఫిర్యాదులు లేవనే సాకుతో ఎవరూ గ్రామాల్లోకి రావడం లేదు. దీంతో అక్రమ ప్లాంట్లు రెచ్చిపోతున్నాయి.

**పరిష్కారం ఏమిటి?**
ప్రభుత్వం వెంటనే నేలకొండపల్లి మండలంలో వాటర్ ప్లాంట్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి. మండలంలోని అన్ని ప్లాంట్ల వివరాలతో కలెక్టర్ కు నివేదిక ఇవ్వాలి.
అనుమతి లేని ప్లాంట్లను సీజ్ చేసి, యజమానులపై ఫస్సై చట్టం కింద కేసు నమోదు చేయాలి. అనుమతి ఉన్న ప్లాంట్ల జాబితాను, వాటి వాటర్ టెస్ట్ రిపోర్టులను మండల కార్యాలయంలో, ప్రతి గ్రామ పంచాయతీలో ప్రదర్శించాలి. ప్రజలు కూడా క్యాన్ కొనేటప్పుడు ఫస్సై నంబర్, ఐఎస్ఐ మార్క్, తయారీ తేదీ ఉందో లేదో చూసి కొనాలి. నీరు అందరి హక్కు. దాన్ని వ్యాపారం పేరుతో కలుషితం చేసే హక్కు ఎవరికీ లేదు. అధికారులు ఇప్పటికైనా మేల్కొనకపోతే, రేపు జరిగే ఆరోగ్య విపత్తుకు బాధ్యత ఎవరిది.?

# మోటార్ సైకిల్ అతివేగంగా ఆజాగ్రత్తగా

# అధిక శబ్దం తో నడుపుతున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు.

**నేలకొండపల్లి అక్టోబర్ 08 మీ వార్త ఆర్ సి:**
నేలకొండపల్లి మండల కేంద్రంలో గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో నేలకొండపల్లి సెంటర్లో పెట్రోలింగ్ చేస్తుండగా కుసుమంచి రోడ్డు వైపు నుండి మోటర్ సైకిల్ను అతివేగంగా, ఆజాగ్రత్తగా, అధిక శబ్దం చేస్తూ ప్రజలకు హాని కలిగించే విధంగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ రాగా అట్టి మోటార్ సైకిల్ నడుపు వ్యక్తి అయిన చెంగాపొంగు ప్రవీణ్, అమ్మపేట గ్రామం, ముదిగొండ మండలం అను అతని మోటార్ సైకిల్ ను సీజ్ చేసి నెలకొండపల్లి ఎస్ఐ పి. శ్రీనివాసరెడ్డి గారు కేసు నమోదు చేసి మండల ప్రజలు ఎవరైనా తమ వాహనాలను లేదా మోటార్ సైకిల్ ను అధిక వేగంగా అజాగ్రత్తగా, అధిక శబ్దం చేస్తూ ప్రజలకు హాని కలిగించేలా వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనబడును. మోటార్ సైకిల్ నడుపు వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ఫోర్ వీలర్ నడుపు వ్యక్తులు సీట్ బెల్ట్ ధరించాలని, అధిక శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా మోటార్ సైకిల్ నడిపినట్లు అయితే వారి యొక్క వివరాలు పోలీసువారికి తెలియజేయాలని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని తెలియజేశారు. సాయంత్రం 4 గంటల సమయంలో నెలకొండపల్లి సెంటర్లో పెట్రోలింగ్ చేస్తుండగా కుసుమంచి రోడ్డు వైపు నుండి మోటర్ సైకిల్ను అతివేగంగా, ఆజాగ్రత్తగా, అధిక శబ్దం చేస్తూ ప్రజలకు హాని కలిగించే విధంగా నిర్లక్ష్యంగా నడుపుకుంటూ రాగా అట్టి మోటార్ సైకిల్ నడుపు వ్యక్తి అయిన చెంగాపొంగు ప్రవీణ్, అమ్మపేట గ్రామం, ముదిగొండ మండలం అను అతని మోటార్ సైకిల్ ను సీజ్ చేసి నెలకొండపల్లి ఎస్ఐ పి. శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేసి మండల ప్రజలు ఎవరైనా తమ వాహనాలను లేదా మోటార్ సైకిల్ ను అధిక వేగంగా అజాగ్రత్తగా, అధిక శబ్దం చేస్తూ ప్రజలకు హాని కలిగించేలా వాహనాలు నడిపితే వారిపై చట్టరీత్యా చర్య తీసుకొనబడును. మోటార్ సైకిల్ నడుపు వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఫోర్ వీలర్



నడుపు వ్యక్తులు సీట్ బెల్ట్ ధరించాలని, అధిక శబ్దం చేస్తూ ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఎవరైనా మోటార్ సైకిల్ నడిపినట్లు అయితే వారి యొక్క వివరాలు పోలీసువారికి తెలియజేయాలని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని తెలియజేశారు.

# గిరిజన గ్రామాలలో గిరిజన చిన్నా సన్నకారు

# రైతులకు నిరంతర ఆదాయ వనరులు కల్పించాలి.

- రైతులకు సాంకేతిక సహకారంతో పాటు మార్గదర్శకత్వం అందించాలి.
- ఐటీడీఏ పిఓ బి రాహుల్.

**భద్రాచలం అక్టోబర్ 08 మన మీ వార్త:**
మారుమూల ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన చిన్న మరియు సన్నకారు రైతులకు మరింత సాంకేతిక సహకారం మార్గదర్శకత్వం అందించి ప్రదర్శన నమూనాలను ప్రభుత్వ పథకాలతో కన్వర్జేన్స్ ద్వారా విస్తృతంగా అమలు చేయడానికి అవసరమైన సాంకేతి సహకారం అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ భారత రూరల్ లైవ్లీ హూడ్స్ ఫౌండేషన్ సభ్యులకు తెలిపారు.
గురువారం నాడు తన చాంబర్లో భారత్ రూరల్ లైవ్లీహుడ్స్ ఫౌండేషన్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ కుల్దీప్ సింగ్ జీ మరియు మనస్ జీ మర్యాదపూర్వకంగా కలిసి తెలంగాణలో దీ=ాఖీ--ఎణఖీజ జూ= ప్రాజెక్టు అమలు, ప్రభుత్వ శాఖలతో కన్వర్జెన్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ దీ=ాఖీ, ఎణఖీజ బ్యాంక్ సహకారంతో 2025--26 ఆర్థిక సంవత్సరం నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం, దుమ్ముగూడెం మరియు చర్ల మూడు మండలాల్లో ఈ జూ= కార్యక్రమాన్ని అమలు చేస్తున్నందున, ఈ ప్రాజెక్టు ద్వారా రైతుల పొలాల్లో Integrated Farming System (IFS), Agro-Horticulture, Nutri Gardens eT]jáTT Crop Diversification వంటి వివిధ ప్రదర్శన నమూనాలను ఏర్పాటు చేసి, వాటి ద్వారా చిన్న మరియు సన్నకారు రైతులకు స్థిరమైన మరియు నిరంతర ఆదాయ అవకాశాలను కల్పించేందుకు BRLF కృషి చేయాలని ఆయన అన్నారు. అనంతరం BRLF జజుూ కుల్దీప్ సింగ్ జీ మాట్లాడుతూ గిరిజన గ్రామాలలోని రైతులకు అవసరమైన సాంకేతిక సహకారం అందించడంతో పాటు, సంబంధిత కార్యక్రమాలకు వ-ఱూ=లను సిద్ధం చేసి మూడు నెలల్లో సమర్పించేందుకు BRLF తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. ప్రభుత్వ శాఖలతో సమన్వయం మరియు కన్వర్జెన్స్ ద్వారా కేంద్ర, రాష్ట్ర



ప్రభుత్వ నిధులను వినియోగించుకుని అనేక కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేసే అవకాశం ఉందని,తద్వారా మరింత మంది చిన్న మరియు సన్నకారు రైతులకు ఈ కార్యక్రమాల ప్రయోజనాలను అందించవచ్చునని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర BRLF బృందం సభ్యులు రాజకృపాల్, శ్రీనివాసరావు, శ్రీ సాయి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో దేవి శరన్నవరాత్రులకు పంచలోహ విగ్రహం వితరణ.





**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**
మండల కేంద్రమైన కామేపల్లి లోని శ్రీహరి హర గురు క్షేత్రంలో ఈనెల 11 నుండి 20 వ,తేది వరకు జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు పంచలోహాల తో చేసిన ఉత్సవ విగ్రహాన్ని దాతలు గురువారం అందజేశారు.ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవాలకు తాత్కాలిక విగ్రహాలను ఏర్పాటు చేసి అనంతరం నిమజ్జనం చేసేవారు దానికి బదులుగా శాశ్వతంగా ఉండే విధంగా సుమారు మూడు లక్షల రూపాయలు విలువచేసే పంచలోహంతో విగ్రహాన్ని దాతల సహకారం తో ఏర్పాటు చేశారు.ఈ విగ్రహానికి గ్రామంలో ప్రజలు అఖండ స్వాగతం పలుకుతుండగా ఊరేగింపుగా మందిరానికి చేర్చారు.ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ, మహంకాళి రామ నర్సయ్య,దమ్మాలపాటి శివాజీ, బండి శ్రీనివాస్, నాగు బండి హనుమంత రావు, గొట్టుపర్తి రఘు, రామకృష్ణ శాస్త్రి,నాగభూష ణరావు,కేశగాని నాగయ్య, మనోజ్ కుమార్,రవికుమార్, నాగేష్, కోటగిరి రాము, డాక్టర్ పూజల శివకృష్ణ, భక్త బృందం పాల్గొన్నారు.

## వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.




**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:**
కామేపల్లి మండలం జాస్తి పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. వై ఆర్ జి కేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో హెచ్ ఐ వి, సుఖ వ్యాధుల పై అవగాహన కల్పించారు. రక్త నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా సూపెర్వైజర్ లక్ష్మి మాట్లాడుతూ హెచ్ఐవీ అనేది అంటు వ్యాధి కాదని, హెచ్ ఐ వి అనేది నాలుగు రకాలుగా వస్తుంది అని సురక్షితం కాని లైంగిక సంబంధాలు, రక్తమార్పిడి, కలుషిత సూది ఇంజక్షన్లు, హెచ్ఐవీ సోకిన తల్లి నుండి జన్మనిచ్చిన బిడ్డకు ఎయిడ్స్ సోకుతుందని ఆమె తెలిపారు. ఏఆర్టీ మందులు వాడుతున్న వ్యాధి గ్రస్తులకు ప్రభుత్వం రూ.4వేల పెన్షన్ ఇస్తుందని, ఎయిడ్స్ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తున్న కారణంగా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఏటా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా ఎయిడ్స్ పరీక్షలు చేయించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, ఎ ఎన్ ఎం సోనీ, ఆశావర్కర్ నాగమణి, విజయ, సర్పంచ్ డి.నాగమణి, సూపెర్వైజర్ లక్ష్మి, లింక్ వర్కర్ రమాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పింజరమడుగులో వైద్య శిబిరం విజయవంతం.

- ఇంటింటా ప్రజల ఆరోగ్యాన్ని అడిగి తెలుసుకున్న డాక్టర్ శ్రీదేవి.
- పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సంరక్షణకు దోహదం.





**కామేపల్లి అక్టోబర్ 08 మీ వార్త ప్రతినిధి:** కామేపల్లి మండలం పింజరమడు గ్రామంలో డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వైద్య శిబిరం విజయవంతం అయింది. జ్వరాల బారిన పడిన వారి ఇళ్లను సందర్శించి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్ శ్రీదేవి, సిబ్బంది అడిగి తెలుసుకున్నారు.పలు ఆరోగ్యపరమైన సూచనలు చేశారు.అదే విధంగా గర్భిణీ స్త్రీల ఇళ్లను సందర్శించారు. గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవడం, ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేయించుకోవడం పై ఈ సందర్భంగా అవగాహన కల్పించడం జరిగింది. గ్రామంలో డ్రై డే కార్యక్రమాలను పర్యవేక్షించి,నీటి నిల్వలు లేకుండా చూడటం, దోమల వృద్ధిని నివారించడం, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ శిబిరంలో సిహెచ్ఓ వెంకటలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ నరేందర్ నాయక్, ఏఎన్ఎం మల్లేశ్వరి, హెల్త్ అసిస్టెంట్ జి.రాంబాబు, ఆశ కార్యకర్తలు మమత,దస్మా, చంద్రి,పంచాయతీ సెక్రటరీ గోపిక పాల్గొన్నారు.

## టీబీ ముక్త్ పంచాయతీలకు సన్మానం జిల్లా కలెక్టర్ కె. హరిత పిలుపు



**ఆసిఫాబాద్ :** జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేసి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మిద్దామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో “క్షయ నిర్మూలనకు యువత సన్నద్ధం – టీబీ ముక్త్ పంచాయతీలకు సన్మాన కార్యక్రమం” జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి అంటు వ్యాధి అని, లక్షణాలు కలిగిన వారిని ఆరంభంలో గుర్తించి 6 నెలల పాటు చికిత్స, మంచి పోషకాహారం అందిస్తే నిర్మూలించవచ్చని తెలిపారు.యువత, వైద్యులు, సర్పంచ్ లు, పాలకవర్గాలు తమ గ్రామాల్లో క్షయపై ప్రజలను చైతన్యపరచాలని, లక్షణాలున్న వారి సమాచారాన్ని వైద్య సిబ్బందికి తెలియజేయాలని సూచించారు.అనంతరం క్షయ రహిత గ్రామ పంచాయతీలుగా ఎంపికైన ఆసిఫాబాద్ మండలం గోవింద్ పూర్, బెజ్జూర్ మండలం పోతేపల్లి, జైనూర్ మండలం పవార్ గూడ, కేరమేరి మండలం సాంగ్వి, సిర్పూర్ (టి) మండలం ఇటిక్యాలపహాడ్, వాంకిడి మండలం దాబా గ్రామాల సర్పంచ్ లు, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ నాగేంద్ర, డీపీవో భిక్షపతి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ వెంకట్, ఎంపీడీఓలు, సర్పంచ్ లు, వైద్యులు, ఎన్సీసీ విద్యార్థులు, గిరిజన గురుకుల బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబరాలు.

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్.**





**భద్రాచలం అక్టోబర్ 08 మన మీ వార్త:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు విద్యార్థులు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. మహిళా సాధికారతవిభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ గొప్ప పండుగని, స్ఫూర్తి కి ఐకమత్యానికి ఈ పండుగ ప్రత్యేకత అని,బతుకమ్మ పండుగ అంటే ప్రకృతిని ఆరాధించడం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు బతుకమ్మలను పేర్చి కోలాట నృత్యాలతో అలరించారు. మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ వెల్లంకి రాఘసుమ, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి హిమజ, అధ్యాపకులు హవీలా, కపిల భారతి, డాక్టర్ సమీర, శరణ్య, భవాని, కల్పన పావని, ఊర్వశి, శశికళ, పూర్ణిమ, కృష్ణవేణి, ఆఫీస్ సూపరింటెంట్ రేవతి తదితరులు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులు అర్హత మేరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి పొంది సద్వినియోగం చేసుకోవాలి.

**- మండలాల్లో జరుగుతున్న రీ సర్వే పనులు నిర్ణీత గడువులో పూర్తి చేయాలి.**

**- భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ.**





**భద్రాచలం అక్టోబర్ 08 మన మీ వార్త:** రోడ్డు పక్కన వీధి వ్యాపారం చేసుకునే వ్యాపారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం భద్రాచలం పాత కూరగాయల మార్కెట్‌ను సందర్శించి, దుకాణదారులు మరియు రోడ్డు పక్కన వ్యాపారులతో మాట్లాడారు. మార్కెట్‌లో అందుబాటులో ఉన్న ప్రాథమిక సౌకర్యాలను పరిశీలించి, త్రాగునీరు, పారిశుధ్యం, మరుగుదొడ్ల సౌకర్యాలు, మరియు ఎండ నుండి రక్షణ కల్పించేందుకు షెడ్ల వంటి నిత్యావసర సౌకర్యాల ఆవశ్యకతను గమనించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్లు, రేషన్ కార్డులు మరియు ఇతర అర్హత గల ప్రయోజనాలతో సహా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రాముఖ్యత గురించి వీధి వ్యాపారులకు సూచించి, అర్హులైన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారికి సూచించారు. ఈ విషయంలో అవసరమైన సహాయాన్ని అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం తన చాంబర్లో తహసిల్దార్ లు, మండల సర్వేయర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రస్తుతం జరుగుతున్న రీ సర్వే పనులపై తాసిల్దార్ మండల సర్వేయర్ల నుండి మండలాల వారీగా వివరాలు అభిప్రాయాలు తెలుసుకొని అధికారిక మార్గదర్శకాలకు అనుగుణంగా ఎటువంటి పొరపాట్లు దొర్లకుండా రీసర్వే పనులను నిర్ణిత సమయంలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం తాసిల్దార్ రామకుమార్, దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఇతర మండలాల తాసిల్దారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గ్భాంతి

**హైదరాబాద్** ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు నానా పటేకర్ ఆకస్మిక మరణం పట్ల ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తీవ్రగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హిందీ, మరాఠీ సినిమాల్లో తన విలక్షణమైన నటన, శక్తివంతమైన సంభాషణా శైలి, సహజమైన అభినయంతో నానా పటేకర్ ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేశారని పేర్కొన్నారు. నటుడిగా మాత్రమే కాకుండా దర్శకుడిగా, రంగస్థల కళాకారుడిగా కూడా ఆయన సినీ రంగానికి విశిష్టమైన సేవలందించారని గుర్తుచేస్తూ నానా పటేకర్ మరణంతో భారతీయ సినీ ప్రపంచం ఒక విలక్షణమైన ప్రతిభను కోల్పోయిందని అన్నారు. నానా పటేకర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు, అభిమానులకు, ప్రగాఢ సానుభూ తిని, తీవ్ర సంతాపాన్ని తెలియజేశారు.

## కోదాడలో జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా 'సేవా సంకల్ప అభియాన్'





**కోదాడ** : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజా జీవితంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న ×'సేవా సంకల్ప అభియాన్'×లో భాగంగా కోదాడలో పలు సేవా కార్యక్ర మాలను ఘనంగా నిర్వహించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. జల్ల జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రక్తదాన శిబిరంతో పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే ఆజాద్‌నగర్‌లోని శ్రీ చైతన్య స్కూల్‌లో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని దేశభక్తి, సేవా భావం, సామాజిక బాధ్యత వంటి అంశాలపై తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోదీ సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజంలోని అన్ని వర్గాలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, దేశభక్తి, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

# సంక్షేమానికి సంపూర్ణ సహకారం: ఎమ్మెల్యే జారె భరోసా.

**- వెలుగులోకి తీసుకురావడంలో జర్నలిస్టులు నిష్పక్షపాతంగా జర్నలిస్టుల హక్కుల సాధనకు టీజేఎంయూ వ్యవహరించాలని కోరారు.**

**- అక్రిడిటేషన్లతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు ఇవ్వాలి: ఇనుపనూరి ప్రభాకర్.**

**ఖమ్మం అక్టోబర్ 8 మన మీ వార్త:**





ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి తనవంతు పూర్తి సహకారం అందిస్తానని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హామీ ఇచ్చారు. తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (టీజేఎంయూ) అశ్వారావుపేట నియోజకవర్గ స్థాయి మహాసభలు గురువారం పట్టణంలోని కెమిలాయిడ్స్ గెస్ట్ హౌస్ లో నిర్వహించారు. నియోజకవర్గం నలుమూలల జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**అర్హులైన ప్రతి జర్నలిస్టుకూ సంక్షేమ పథకాలు అందాలి.**

టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఇనుపనూరి ప్రభాకర్ మాట్లాడుతూ అక్రిడిటేషన్ ఉన్నవారితో పాటు అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. అక్రిడేషన్లతో సంబంధం లేకుండా ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు, పింఛన్లు, హెల్త్ కార్డులు అందించాలని కోరారు. చిన్న పత్రికల మనుగడ కోసం ప్రభుత్వ ప్రకటనలను సమానంగా కేటాయించాలని, జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, కేసుల విషయంలో టీజేఎంయూ అండగా ఉంటుందని తెలిపారు. త్వరలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వర్కింగ్ జర్నలిస్టులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని, జిల్లావ్యాప్తంగా యూనియన్ను బలోపేతం చేస్తామన్నారు.

**జర్నలిస్టులకు అండగా ఉంటా.**

ఎమ్మెల్యే జారె మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ సమాజంలో ప్రజలక ప్రభుత్వానికి మధ్య జర్నలిస్టులు కీలక వారధిగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలోని పాత్రికేయుల సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, విద్యా రాయితీలు అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి తనవంతు సహకారం అందిస్తానని చెప్పారు. విధి నిర్వహణలో జర్నలిస్టులు ఎదుర్కొనే సమస్యలు, వేధింపుల పరిష్కారానికి కూడా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వాస్తవాలను నిర్భయంగా ప్రజల ముందుకు తీసుకురావడంతో పాటు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేలా జర్నలిస్టులు తమ కలానికి పదును పెట్టాలని సూచించారు.

**వాస్తవాలను వెలికితీయడమే జర్నలిజం.**

అశ్వారావుపేట మున్సిపల్ రమేష్ బాబు మాట్లాడుతూ సమాజ హితం కోసం పనిచేస్తున్న జర్నలిస్టులను ప్రభుత్వాలు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వార్తలను ప్రచురించే ముందు వాస్తవాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో టీజేఎంయూ మహాసభలు నిర్వహించి అనంతరం జిల్లాస్థాయిలో భారీ సమావేశం ఏర్పాటు చేస్తామని ప్రభాకర్ తెలిపారు. నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ ఇండియా (ఎన్ యూజేఐ) అనుబంధ సంస్థగా జర్నలిస్టుల హక్కుల సాధన కోసం భవిష్యత్ లో పెద్దఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. పాత్రికేయులంతా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో టీజేఎంయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సామల ప్రవీణ్ కుమార్, కోశాధికారి ఏఎం కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాతగట్ల రవి, ఖమ్మం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రణీత్ కుమార్, నాయకులు జి రాజశేఖర్, రవి, శ్రీమన్నారాయణ పాటు నియోజకవర్గం నలుమూలల నుంచి జర్నలిస్టులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన

**పార్ట్‌టైమ్ జాబ్, ఆన్‌లైన్ షాపింగ్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి**

**డిజిటల్ యుగంలో సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి**



**మహబూబ్ నగర్ :** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న సైబర్ జాగృక్త దివాస్ కార్యక్రమంలో భాగంగా, జిల్లా ఎస్పీ డి.జానకి, సూచనల మేరకు సైబర్ జాగృక్త దివాస్ సందర్భంగా మహబూబ్‌నగర్ పట్టణంలోని ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల (మహిళలు) నందు బుధవారం విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు మరియు సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ పాల్గొని విద్యార్థులకు సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటేశ్వర్లు గారు మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు వివిధ రూపాల్లో జరుగుతున్నాయని, ముఖ్యంగా ఆన్‌లైన్ ఫ్రాడ్‌లు, పార్ట్‌టైమ్ జాబ్ మోసాలు, నకిలీ ఉద్యోగాల పేరుతో మోసాలు, ఇన్‌పర్సనేషన్ (వ్యక్తులుగా నటించి మోసాలకు పాల్పడటం), ఫోన్ కాల్స్ మరియు మెసేజ్‌ల ద్వారా మోసాలు వంటి వాటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయడం, ౧ూఖ, ఖఎ౫, అ౦౦, బ్యాంక్ వివరాలు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవడం చేయకూడదని తెలిపారు. సైబర్ క్రైమ్ డీఎస్పీ గిరి కుమార్ గారు మాట్లాడుతూ, సైబర్ నేరగాళ్లు ప్రజలను నమ్మించి వారి బ్యాంకు ఖాతాల నుంచి డబ్బులు దోచుకునేందుకు కొత్త కొత్త పద్ధతులను ఉపయోగిస్తున్నారని వివరించారు. ముఖ్యంగా ఆన్‌లైన్ షాపింగ్ ఫ్రాడ్‌లు, ఇన్‌పర్సనేషన్ మోసాలు, పార్ట్‌టైమ్ జాబ్ ఫ్రాడ్‌లు మరియు ఇతర ఆన్‌లైన్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (ఖఖ) ద్వారా వివిధ రకాల సైబర్ నేరాలు, వాటి విధానాలు, మోసాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించే పోస్టర్లను ప్రదర్శిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో సైబర్ నేరాల నివారణకు సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండడంతో పాటు, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు మరియు సమాజంలోని ఇతరులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రావణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు. సుమారు 300 మంది కళాశాల విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని సైబర్ నేరాల నివారణకు సంబంధించిన అవగాహనను పొందారు. "అప్రమత్తతే సైబర్ నేరాల నుంచి రక్షణ ? మోసానికి గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయండి" అని పోలీసు అధికారులు విద్యార్థులకు సూచించారు.

## రైతులకు నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలి

**ఎండిపోతున్న పంటలను కాపాడాలి**

**ఇది కాలం తెచ్చిన కరువు కాదు.కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువు:**

**గుంజపడుగు హరిప్రసాద్ టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు**



**చొప్పదండి** : రామడుగు మండలంలోని దత్తోజిపేట గ్రామంలో సరైన విద్యుత్ సరఫరా లేక సాగునీరు అందక ఎండిపోయిన వరి పొలాలను తెలంగాణ రక్షణ సేన కరీం నగర్ జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ రైతులు ఎంతో కష్టపడి సాగు చేసిన వరి పంటకు సరైన సమయంలో నీరు అందకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యుత్ సరఫరాలో అంతరాయాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. వ్యవసాయానికి నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు విద్యుత్ సమస్యలపై అధికారులు వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే గుర్తించి వారికి పంట నష్టపరిహారం అందించాలని రైతుల సమస్యలను నిర్లక్ష్యం చెయ్యకుండా రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని లేనిఎడలతెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రైతుల పక్షాన పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని తెలంగాణ రక్షణ సేన జిల్లా అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట చొప్పదండి నియోజకవర్గం నాయకులు మ్యాకల తిరుపతి చంటి శ్రీనివాస్ మ్యాక వినోద్ శ్రీరాముల రమేష్ పుల్ల మల్లేశం కరీంనగర్ నగర పార్టీ అధ్యక్షులు రంగరవేణి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



**సికింద్రాబాద్ :** దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఎన్ హెచ్ ఎం కింద పనిచేస్తున్న ఉద్యోగులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు క్రమబద్ధీకరించి, పర్మినెంట్ ఉద్యోగులుగా కొనసాగిస్తున్నాయి. అయితే తెలంగాణలో మాత్రం ఇంతకాలంగా సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పటివరకు శాశ్వత ఉద్యోగ భద్రత కల్పించకపోవడం బాధాకరమని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. హెల్త్ డిపార్ట్మెంట్లో నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్ హెచ్ ఎం) కింద వివిధ కేటగిరీల్లో పనిచేస్తున్న దాదాపు 17 వేల మంది ఉద్యోగులు గత 15 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. వీరిలో డాక్టర్లు, నర్సులు, టెక్నికల్ సిబ్బంది తదితర విభాగాలకు చెందిన ఉద్యోగులు ఉన్నారని అన్నారు. ఎన్ హెచ్ ఎం పథకంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూరుస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం తన పరిధిలో ఉద్యోగుల విధివిధానాలు, ఉద్యోగ భద్రత, ఇతర సౌకర్యాలపై తగిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. గత 10 15 సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో కీలకమైన సేవలు అందిస్తున్న సుమారు 17 వేల మంది ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను డాక్టర్ల నుంచి టెక్నికల్ సిబ్బంది వరకు పర్మినెంట్ చేయాలన్న వారి డిమాండ్ను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని అన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం అక్టోబర్ 13న రాష్ట్రంలోని అన్ని కలెక్టరేట్ల ముందు ఔఊఓ ఉద్యోగులు చేపట్టనున్న ధర్నాకు నా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం ఔఊఓ ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు.